క్లుప్తంగా

సంతోషిమాతకు పూజలు



పూజలందుకుంటున్న అమ్మవారు

శ్రీకాకుళం కల్చరల్: పాత శ్రీకాకుళంలోని సంతోషిమాత అమ్మవారి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు మోదుకూరి కిరణ్ శర్మ నేతృత్వంలో మూలవిరాట్టుకు అభిషేకాలు నిర్వహించి అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో పూజలు చేశారు. అనంతరం పూలతో అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వీరభద్రుడికి అష్టోత్తర పుస్తకార్చన



స్వామివారి చెంతన పుస్తకాలు

శ్రీకాకుళం కల్చరల్: అనంతపురం జిల్లా లేపాక్షి క్షేత్రంలో 15వ శతాబ్దం నాటి ప్రాచీన వీరభద్రస్వామి ఆలయంలో అష్టోత్తర పుస్తకార్చన నిర్వహించినట్లు కాశిని వేంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణానికి చెందిన కాశిని వెంకటేశ్వరరావు, రమణమ్మ దంపతులు స్వీయ రచన 'జయహో వీరభద్రా' అనే పుస్తకాన్ని 108 పుస్తకాలతో అర్చన జరిపించి, వాటిని భక్తులకు ఉచితంగా వితరణ చేసేందుకు ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహశర్మకు అందచేశారు. దేశంలోని 108 వీరభద్ర ఆలయాల విశేషాలను, ఆరాధన స్తోత్రాలను, వీరభద్ర చరిత్రను పుస్తకంలో పొందుపరిచినట్లు రచయితలు తెలిపారు.

రిమ్స్‌లో అన్నప్రసాద వితరణ



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: రిమ్స్ అన్నపూర్ణ నిత్యదాన సేవా పథకంలో భాగంగా రోగులతో వస్తున్న సహాయకులకు శుక్రవారం అన్నప్రసాద వితరణ నిర్వహించారు. లోకనాథం రామారావు పుట్టిన రోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

చిన్నారి ఆరోగ్యంపై ఎమ్మెల్యే ఆరా



చిన్నారి ఆరోగ్యంపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

జి.సిగడాం: వాండ్రంగి గ్రామ సర్పంచ్ సాకేటి నాగరాజు మనవరాలు నిర్విత (2) శరీరంపై వేడినీళ్లు పడడంతో గాయపడి శ్రీకాకుళంలోని మెడికవర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ శుక్రవారం ఆస్పత్రికి వెళ్లి చిన్నారి ఆరోగ్యపరిస్థితిపై ఆరా తీశారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట మండల వైఎస్సార్‌సీపీ నాయకులు పేడాడ శ్రీరామమూర్తి, చిత్తిరి మోహన్ ఉన్నారు.

తహశీల్దార్ కార్యాలయం పరిశీలన



రెవెన్యూ కార్యాలయంలో ట్రైనీ కలెక్టర్ రాఘవేంద్ర మీనా

గార: మండల రెవెన్యూ కార్యాలయాన్ని ట్రైనీ కలెక్టర్ రాఘవేంద్ర మీనా శుక్రవారం సందర్శించారు. కార్యాలయంలో జరుగుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. డిప్యూటీ తహశీల్దార్ సీహెచ్‌జీవీ ప్రసాదరావు కార్యాలయంలోని గదులు, ఉద్యోగులు, విధులను వివరించారు. వారం రోజుల పాటు మండలంలో ట్రైనీ కలెక్టర్ పర్యటించనున్నారు.

విద్యార్థి దశ కీలకం



మాట్లాడుతున్న డీఎల్ఎస్ఏ కార్యదర్శి సన్యాసినాయుడు

శ్రీకాకుళం పాతబస్టాండ్: విద్యార్థి దశ జీవితంలో అత్యంత కీలకమైనదని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఆర్.సన్యాసినాయుడు అన్నారు. శుక్రవారం శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ పురుషుల కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు వంశీకృష్ణ, చిన్నారావు యాదవ్, భూషణ్, ఆర్వీరావ్, రామారావు, రవికుమార్, గణపతిరావు, ఢిల్లేశ్వరరావు, శాంతి ప్రియ, హరిత, రవికుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

అయ్యప్ప బ్రహ్మోత్సవం..

ముక్తికి సోపానం

- ముగిసిన ఆరాట్టు ఉత్సవాలు
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



ఉత్సవమూర్తిని నాగావళి నదికి ఊరేగింపుగా తీసుకెళుతున్న అయ్యప్పస్వాములు



నది ఒడ్డున స్వామికి అభిషేకాలు చేస్తున్న అర్చకులు

శ్రీకాకుళం కల్చరల్: జిల్లా కేంద్రంలోని బలగ అయ్యప్పస్వామి ఆరాట్టు బ్రహ్మోత్సవాలు శుక్రవారం వైభవంగా ముగిశాయి. ఆలయ కమిటీ, అర్చకుల ఆధ్వర్యంలో కేరళ సంప్రదాయ పద్ధతిలో పదిరోజులుగా ఉత్సవాలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ప్రతిరోజూ భక్తిశ్రద్ధలతో శతకలశారాధనలు జరిగాయి. ఉత్సవాల ముగింపు సందర్భంగా అర్చకులు దేవరకొండ శంకరనారాయణ ఆధ్వర్యంలో స్వామివారిని భక్తులు ఊరేగింపుగా తీసుకెళ్లారు. నాగావళి నదిలో శ్రీమణికంఠ ఘాట్ వద్ద వేద మంత్రాలు, సప్తవర్ణ ఏకాదశ ఛత్రసేవలు, మంగళవాయిద్యాలు, బాణాసంచా వినోదాల నడుమ నదీస్నానం, శతకలశారాధన, అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం భక్తులందరూ మూల విరాట్‌కు నవవిధ ద్రవ్య అభిషేకాలతో అభిషేకించారు. భక్తులకు ప్రసాదం అందజేశారు. ఉత్సవాలను దిగ్విజయంగా నిర్వహించినందుకు అర్చకులు శంకరనారాయణశర్మ, బృందాన్ని పట్టువస్త్రాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రెడ్డి చిరంజీవులు, దానేటి రాజారావు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ప్రభుత్వ ప్రోత్సాహం



బహుమతులు అందజేస్తున్న దృశ్యం

జి.సిగడాం: దివ్యాంగులను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని ఎంఈవోలు అరసాడ రవి, ముళ్ల శ్రీనివాసరావు అన్నారు. విజయం సాధించాలనే లక్ష్యముంటే అంగవైకల్యం అడ్డుకాదని చెప్పారు. జి.సిగడాంలోని ఎంఆర్‌సీ కార్యాలయంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పిల్లలకు పలు పోటీలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంగవైకల్యం ఉన్న వారు సైతం అన్ని రంగాల్లో మంచి ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. ఐఈడీ ఉపాధ్యాయుల ద్వారా మానసిక దివ్యాంగులకు ప్రత్యేక ఫిజియోథెరపీని అందిస్తున్నట్లు చెప్పారు. అనంతరం పరుగు, కబడ్డీ, డ్యాన్స్ పోటీలలో గెలుపొందిన దివ్యాంగు పిల్లలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యాయులు శీరరాము, ఫిజియోథెరపీ వైద్యాధికారి రమ్యప్రియాంక, ఐఈఆర్‌పీఎస్ టి.కృష్ణ, సీహెచ్ మాధురి, ఎస్.కృష్ణవేణి, అర్జున్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు విద్యార్థిని ఎంపిక



రాజేశ్వరిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

జి.సిగడాం: రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు డి.బొండపల్లి (డి.ఆర్ వలస) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థిని టి.రాజేశ్వరి ఎంపికైనట్లు హెచ్ఎం కూర్మినాయుడు శుక్రవారం తెలిపారు. ఇటీవలస జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబర్చడం ద్వారా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు పేర్కొన్నారు. నెల 18వ తేదీ నుంచి కృష్ణా జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో రాజేశ్వరి పాల్గొంటారని పీడీలు బి.రాజ్యలక్ష్మి, కొంచాడ బెనర్జీ తెలిపారు. విద్యార్థినిని సర్పంచ్ కుమరాపు శాంతమ్మ, ఎంపీటీసీ సభ్యుడు రమేష్ నాయుడు, ఎంఈవోలు అరసాడ రవి, ముళ్ల శ్రీనివాసరావు, సీనియర్ ఉపాధ్యాయులు కుమరాపు లక్ష్మణరావు, బి.కృష్ణంనాయుడు, పీఎంసీ సభ్యుడు కె.రాజు అభినందించారు.

గోపాలరత్న అవార్డు గ్రహీతకు సన్మానం



ప్రసాదరావును సన్మానిస్తున్న దృశ్యం

గార: జాతీయ స్థాయిలో గోపాలరత్న అవార్డు అందుకున్న జల్లువలస గ్రామానికి చెందిన ఎం.ప్రసాదరావుకు పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శుక్రవారం గుంటూరులోని పశుగణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో సంస్థ అధ్యక్షుడు గొల్లపల్లి విజయకుమార్, సీటీవో డాక్టర్ ఎం.శ్రీనివాసరావులు దుశ్శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో శ్రీకాకుళం జేడీ డాక్టర్ కిషోర్, ఈవో ఎస్.మన్మధరావు, డీడీ జగన్నాధరావు తదితరులు పాల్గొన్నారు.

17న న్యాయవాదుల వనభోజనాలు

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 17న వనభోజన మహోత్సవం నిర్వహించనున్నట్టు అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎన్ని సూర్యారావు, కార్యదర్శి పొన్నాడ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎచ్చెర్లలోని శ్రీ వేంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాల, బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయాలను ఆనుకుని ఉన్న ప్రదేశంలో జరిగే ఈ కార్యక్రమానికి న్యాయవాదులు, న్యాయవాద గుమస్తాలు, అసోసియేషన్ ప్రతినిధులు కుటుంబ సభ్యులతో సహా హాజరుకావాలని కోరారు. ఉదయం 9 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

వృద్ధాశ్రమానికి వితరణ

శ్రీకాకుళం కల్చరల్: పాత ఎంప్లాయిమెంట్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఖ్యాతి వృద్ధాశ్రమానికి వైశ్యరాజు శశిభూషణ్ రాజుదంపతులు రైస్ కుక్కర్, గ్యాస్ స్టవ్ శుక్రవారం విరాళంగా అందించారు. కార్యక్రమంలో నిర్వాహకులు పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారం తిప్పికొట్టాలి



సోషల్ మీడియా సైన్యంతో ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల క్యాంపస్, రణస్థలం: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సోషల్ మీడియా పాత్ర కీలకమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. జేఆర్‌పురంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా సభ్యులతో శుక్రవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లో మీడియా చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. గత ప్రభుత్వం, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో ఉన్న వ్యత్యాసాలు, మ్యానిఫెస్టో అమలు తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు కార్యక్రమంలో ఎచ్చెర్ల అసెంబ్లీ నియోజకవర్గ, మండలాల సోషల్ మీడియా కన్వీనర్లు, సహాయ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా పథకాలు



గార: పూసర్లపాడులో సంక్షేమ బోర్డు ఆవిష్కరిస్తున్న ఎంపీపీ గొండు రఘురామ్



జి.సిగడాం: సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు



ఎచ్చెర్ల: లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎంపీపీ చిరంజీవి

గార: అర్హులైన ప్రతిఒక్కరికి అర్హతే ప్రామాణికంగా పథకాలు అందజేస్తున్నామని ఎంపీపీ గొండు రఘురామ్ అన్నారు. శుక్రవారం పూసర్లపాడు సచివాలయంలో వైస్ ఎంపీపీ అరవల రామకృష్ణ ఆధ్వర్యంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సంజీవి రమణయ్య, మండల పార్టీ కన్వీనర్ పీస గోపి, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, కొయ్యాన నాగభూషణం, యాళ్ల నారాయణమూర్తి, అరవల రామారావు, ఈవోపీఆర్డీ పి.శ్రీనివాసరావు, అరవల నరసింగరావు, జి.సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్: రాష్ట్రానికి సీఎం జగన్ పాలన ఎంతో అవసరమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. వప్పంగి గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొని పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళం నియోజకవర్గ అభివృద్ధి మంత్రి ధర్మాన ప్రసాదరావుతోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చిట్టి జనార్దనరావు, మూకళ్ల తాతబాబు, పీఏసీఎస్ గుండ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం

జి.సిగడాం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్‌మోహన్ రెడ్డితోనే అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ మీసాల సత్యవతి, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ అన్నారు. మెట్టవలస గ్రామ సచివాలయంలో 'వై ఏపీ నీడ్స్ జగన్'కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సీఎం జగన్ తీసుకువచ్చారన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల సన్యాసిరావు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మక్క వెంకటిసాయి, నాయకులు డకర సురేష్‌కుమార్, విక్రం కోటిబాబు, పున్నాన అక్కలనాయుడు, ఈఓపీఆర్డీ ఎస్.శ్రీనివాసరావు, ఎంఎల్‌వో కీర్తి గౌరీశంకరరావు, ధర్మవరపు సతీష్ పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు



రణస్థలం: డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

అర్హులకు సంక్షేమం వర్తింపు

ఎచ్చెర్ల: అర్హులందరికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమాన్ని చేరువ చేశారని ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. ముద్దాడ గ్రామంలో వై నీడ్ ఏపీ జగన్.. పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా అందరూ పని చేయాలన్నారు. అనంతరం గృహసారథులు, వలంటీర్లతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ముద్దాడ శంకర్, జేసీఎస్ కన్వీనర్ మూగి శ్రీరాములు, వైస్ ఎంపీపీ బెండు రామారావు, నాయుకులు గొలివి రామకృష్ణ, వండాన చిన్నికృష్ణ, లింగాల లక్ష్మణ్, పొలం మోహన్ పాల్గొన్నారు.



శ్రీకాకుళం రూరల్: వప్పంగిలో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

సంచాంలో..

రణస్థలం: సంచాం గ్రామంలో 'వై ఏపీ నీడ్స్ జగన్'కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ జెండాను నాయకులు ఆవిష్కరించారు. అనంతరం సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. పల్లె నిద్ర, సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, ఈవోపీఆర్డీ ప్రభాకర్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు మహంతి పెద్దరామినాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జి చిల్లా వెంకటరెడ్డి, నాయకులు మీసాల దాలినాయుడు, రెడ్డి ఆనంద్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాల నియామకం

శ్రీకాకుళం నియోజకవర్గం

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): వైఎస్సార్‌సీపీ జిల్లా అనుబంధ విభాగాల కమిటీలో శ్రీకాకుళం నియోజకవర్గానికి చెందిన పలువురిని నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది.

- **జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ కమిటీ:** దాసరి చిన్నారావు (వైస్ ప్రెసిడెంట్), గంటా ఫిలోమన్ (జనరల్ సెక్రటరీ), యారగళ్ల శ్రీనివాసరావు (సెక్రటరీ), మోరుబారికి ప్రసాద్ (సెక్రటరీ), గంగళ్ల గణేష్ (జాయింట్ సెక్రటరీ), రౌతు దేవకిరణ్ (జాయింట్ సెక్రటరీ).
- **జిల్లా మహిళా విభాగం కమిటీ:** మూకళ్ల సుగుణ (జనరల్ సెక్రటరీ), సుగ్గు లక్ష్మి నరసింహాదేవి (సెక్రటరీ), నక్క ఉమ (సెక్రటరీ), వమరవిల్లి భారతి (జాయింట్ సెక్రటరీ), లింగుబేరి కృష్ణవేణి (జాయింట్ సెక్రటరీ)
- **జిల్లా మైనార్టీ సెల్ కమిటీ:** మహ్మద్ ఆలీ బాగ్ (ప్రెసిడెంట్), సయ్యద్ నవాబ్ (వైస్ ప్రెసిడెంట్), ముజీబుర్ ర హీమామ్ (జనరల్ సెక్రటరీ), ఎస్.కె.బాబుల్లా (సెక్రటరీ), కె.ఎస్.హమానుల్లా (సెక్రటరీ), ఎస్.కె.అమీరుద్దీన్ (జాయింట్ సెక్రటరీ), ఎం.డి.సునీల్ బాషా (జాయింట్ సెక్రటరీ)
- **జిల్లా పంచాయితీరాజ్ వింగ్ కమిటీ:** గేదెల చెంగలరావు (జనరల్ సెక్రటరీ), పీసా శ్రీహరి (సెక్రటరీ), బలగ.పండరీనాథ్ (సెక్రటరీ), ఆబోతుల రామమోహనరావు (జాయింట్ సెక్రటరీ), అంధవరపు శ్రీనివాసరావు (జాయింట్ సెక్రటరీ)
- **జిల్లా పబ్లిసిటీ వింగ్ కమిటీ:** పీశెట్టి మధుబాబు (జనరల్ సెక్రటరీ), యడ్ల వెంకట్ (సెక్రటరీ), మడేపల్లి భరద్వాజ్ (సెక్రటరీ), దండి రాజేంద్ర దేవ్ (జాయింట్ సెక్రటరీ), కామేని హరిబాబు (జాయింట్ సెక్రటరీ)
- **జిల్లా రైతు విభాగం కమిటీ:** అంబటి శ్రీనివాసరావు (ప్రెసిడెంట్), తంగి అప్పన్నస్వామి (జనరల్ సెక్రటరీ), జి.సింహాద్రిరావు (జాయింట్ సెక్రటరీ), మజ్జి రమణ (జాయింట్ సెక్రటరీ)
- **జిల్లా ఎస్సీ సెల్ కమిటీ:** పొన్నాడ రుషేశ్వరరావు (ప్రెసిడెంట్), కల్లేపల్లి రాంగోపాల్ (వైస్ ప్రెసిడెంట్), యజ్జల గురుమూర్తి (జనరల్ సెక్రటరీ), ధనం చిన్నారి (సెక్రటరీ), నల్లబారిక శ్రీను (సెక్రటరీ), అరుగుల కుమార్ (జాయింట్ సెక్రటరీ), నీలాపు ముకుందరావు (జాయింట్ సెక్రటరీ)
- **జిల్లా ఎస్టీ సెల్ కమిటీ:** బి.ఉమామహేశ్వరరావు (వైస్ ప్రెసిడెంట్)
- **జిల్లా విద్యార్థి విభాగం కమిటీ:** మార్పు పృథ్వీ (ప్రెసిడెంట్), మార్పు దుర్గాప్రసాద్ (జనరల్ సెక్రటరీ), వారాధి రవి (సెక్రటరీ), భగాది మనోజ్ (సెక్రటరీ), మహ్మద్ లియాజ్ (జాయింట్ సెక్రటరీ), నాగిరెడ్ల లక్ష్మణ్ (జాయింట్ సెక్రటరీ)
- **జిల్లా చేనేత వింగ్ కమిటీ:** ఉయ్యూరు చిట్టిబాబు (వైస్ ప్రెసిడెంట్), అగపు కిరణ్ (జనరల్‌సెక్రటరీ), మురక లక్ష్మణరావు (సెక్రటరీ), అగపు వీరభద్రుడు (సెక్రటరీ), కాసిన సతీష్ (జాయింట్ సెక్రటరీ)
- **జిల్లా యువజన విభాగం కమిటీ:** మెంటాడ స్వరూప్‌కుమార్ (ప్రెసిడెంట్), గుండ హరీష్(జనరల్ సెక్రటరీ), వారాధి రవికుమార్ (సెక్రటరీ), గొర్లె శశిభూషణరావు (సెక్రటరీ); ఉంగ్రాడ శివ (సెక్రటరీ), మట్టా నాగేష్‌రాజు (జాయింట్ సెక్రటరీ), ఎలగలి విజయ్‌కృష్ణ (జాయింట్ సెక్రటరీ)

ఎచ్చెర్ల నియోజకవర్గం

ఎచ్చెర్ల క్యాంపస్: వైఎస్సార్‌సీపీ జిల్లా అనుబంధ కమిటీల్లో ఎచ్చెర్ల నియోజకవర్గానికి చెందిన పలువురిని నియమించారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి శుక్రవారం ప్రకటన విడుదల చేశారు.

- **జిల్లా బీసీసెల్ కమిటీ:** జనరల్ సెక్రటరీ ఈసర్ల గోవిందరావు, సెక్రటరీలు వాల్లె దాలినాయుడు, కొంతల లక్ష్మణరెడ్డి, జాయింట్ సెక్రటరీలుగా మూగి సన్యాసిరావు, పంచాది నరసింహమూర్తి
- **జిల్లా క్రిస్టియన్ మైనారిటీ సెల్:** జనరల్ సెక్రటరీగా టంపోల పేతరు, సెక్రటరీలుగా అల్లు ఇమ్మాన్యుల్, తోలపి శ్రీనిబాబు, జాయింట్ సెక్రటరీలుగా బెహరా రాంబాబు, రాకోటి చంద్రశేఖర్‌రావు
- **జిల్లా కల్చరల్ వింగ్ కమిటీ:** జనరల్ సెక్రటరీగా బోనం గురుమూర్తి, సెక్రటరీలుగా పిసిని లక్ష్మణరావు, అలుపాన నారాయణరెడ్డి, జాయింట్ సెక్రటరీలుగా సత్తారు గోపి, భూపతి చిన్నం నాయుడు
- **జిల్లా మహిళా విభాగం కమిటీ:** జనరల్ సెక్రటరీ గురణ తిరుమలమానస, సెక్రటరీలుగా నక్కా హేమలత, గొర్లె కుమారి, జాయింట్ సెక్రటరీలుగా మీసాల లక్ష్మి, గుండ భాగ్యశ్రీ
- **జిల్లా మైనారిటీ సెల్ కమిటీ:** జనరల్ సెక్రటరీగా ఎస్‌కే బాషా, సెక్రటరీలుగా ఎండీ షేరజ్‌ఖాన్, ఎస్‌కే సూరిసాహిద్, జాయింట్ సెక్రటరీలుగా ఎస్‌కే బాషా, పటాన్ దా
- **జిల్లా పంచాయతీ రాజ్ వింగ్ కమిటీ:** జనరల్ సెక్రటరీగా ముద్దాడ శంకరరావు, సెక్రటరీలుగా గొర్లె అప్పలనర్సునాయుడు, ఉర్లాపు లక్ష్మి, జాయింట్ సెక్రటరీలుగా మూగుపల్లి రాముడు, భూపతి సురేష్
- **జిల్లా పబ్లిసిటీ వింగ్ కమిటీ:** జనరల్ సెక్రటరీగా కిలారి సన్యాసిరావు, సెక్రటరీలుగా పైడి శ్రీనివాసరావు, టంకాల సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీలుగా నాగం కనక రాజు, మద్దు లక్ష్మణరావు
- **జిల్లా రైతు విభాగ కమిటీ:** జనరల్ సెక్రటరీగా బంతు జగన్నాథం, సెక్రటరీలుగా దన్నాన సత్యం నాయుడు, చిలకపల్లి పరందామయ్య, జాయింట్ సెక్రటరీలుగా మజ్జి జగన్నాథం, తిరుమలరెడ్డి గౌరీ శంకరరావు
- **జిల్లా ఎస్సీ సెల్ కమిటీ:** జనరల్ సెక్రటరీగా రేగాన రాంబాబు, సెక్రటరీలుగా బోనెల ఈశ్వరరావు, అదపాక శ్రీరాములు, జాయింట్ సెక్రటరీలుగా దోమన చంటిబాబు, అలజంగి కృష్ణ
- **జిల్లా ఎస్టీ సెల్ కమిటీ:** జనరల్ సెక్రటరీగా గొర్లె వెంకటరమణ, సెక్రటరీలుగా గాదె ల సింహాచలం, తార అప్పలరాజు, జాయింట్ సెక్రటరీలుగా గాదెల జగన్నాథం, గొర్లె పోలినాయుడు
- **జిల్లా స్టూడెంట్ వింగ్ కమిటీ:** జనరల్ సెక్రటరీగా బాలి శ్రీను, సెక్రటరీలుగా గొర్లె చైతన్య, కొర్రయి రమణ, జాయింట్ సెక్రటరీలుగా నడిమింటి సునీల్, కంబపు వెంకట రెడ్డి
- **జిల్లా విభజన విభాగం కమిటీ:** జనరల్ సెక్రటరీగా కొమ్ము సాయి, సెక్రటరీలుగా పచ్చిగుళ్ల రవికుమార్, ఉప్పాడ అచ్చిబాబు, జాయింట్ సెక్రటీలుగా దొంకల అప్పల రాజు, కింతలి నాగభూషణ రావు.
- **జిల్లా వీవర్స్ వింగ్ కమిటీ:** జనరల్ సెక్రటరీగా టి.సతీష్, సెక్రటరీలుగా పండిని అప్పారావు, టిగుటి రాంబాబు, జాయింట్ సెక్రటరీలుగా తూటి అప్పారావు, కనగం అప్పారావు.
- **జిల్లా యూత్ వింగ్ కమిటీ:** జనరల్ సెక్రటరీలుగా గొర్లె శ్రీను, సెక్రటరీగా గుండ రవి, కిల్లారి మధు, జాయింట్ సెక్రటరీలుగా దన్నాన హరి, పిల్లా తాత.

ఆదర్శ నాయకులకు ఘనంగా నివాళి



లావేరు: మాట్లాడుతున్న హెచ్ఎం శ్రీనివాసరావు



రణస్థలం: పొట్టిశ్రీరాములు, పటేల్ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న దృశ్యం



శ్రీకాకుళం క్రైమ్: అమరజీవి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎస్పీ రాధిక



శ్రీకాకుళం: శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

శ్రీకాకుళం క్రైమ్: అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎస్పీ జి.ఆర్.రాధిక పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు టి.పి.విఠలేశ్వరరావు, తిప్పేస్వామి, డీఎస్పీలు వై.శృతి, సీహెచ్‌జీవీ ప్రసాదరావు, బి.విజయ్‌కుమార్, కె.శ్రీనివాసన్, ట్రైనీ డీఎస్పీ సీహెచ్ రాజా, సీఐ పి.శ్రీనివాసరావు, ఆర్ఐలు డి.సురేష్, ఉమామహేష్, ఎస్ఐలు, కార్యాలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

లావేరు: దేశ సమగ్రతకు సర్దార్ వల్లభాయ్‌పటేల్ ఎంతో కృషి చేశారని అదపాక హైస్కూల్ హెచ్ఎం పి.శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పటేల్ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సంస్థానాలను విలీనం చేసి దేశ సమగ్రతను కాపాడటానికి వల్లబాయ్ పటేల్ ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం జి.బాలకృష్ణ, జేవీవీ రాష్ట్ర కార్యదర్శి జి.గిరిధర్, స్టాఫ్ కార్యదర్శి పి.ఉదయ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

- రణస్థలం: రణస్థలం మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం అమరజీవి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక పోరాట యోధుడు పొట్టి శ్రీరాములు, భారత రత్న వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, ఎంపీడీవో ఆర్.రమణమూర్తి, అధికారులు పాల్గొన్నారు.
- శ్రీకాకుళం: అమరజీవి పొట్టి శ్రీరాములు పోరాటం స్ఫూర్తిదాయకమని రైల్వే మాజీ సలహాదారు మంత్రి నరసింహమూర్తి అన్నారు. పట్టణంలో పొట్టిశ్రీరాములు విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దేశెళ్ల గోవింద, మల్లిబాబు, కూరాకుల వెంకటరావు, ఎస్.ధర్మారావు, రమేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి కాలువ పనులకు ప్రాధాన్యం

గార: ఉపాధి హామీ పథకంలో సాగునీటి కాలువ పనులకు ప్రాధాన్యమివ్వాలని ఎంపీపీ గొండు రఘురామ్ అన్నారు. శుక్రవారం గార మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రజావేదిక నిర్వహించారు. జిల్లా విజిలెన్సు అధికారి లవరాజు, ఏపీడీ ఎస్.రమణయ్య, ఎస్ఆర్‌పీ దాస్, ఎంపీడీవో సంజీవి రమణయ్య, ఏపీవో సీహెచ్ సంధ్యారాణి పాల్గొన్నారు.